**చేతిలో పుస్తకం ఉన్నా వినీల చదవటంలేదు. ఆమె దిండుకి చేరగిలబడి ఏదో ఆలోచిస్తుంది. ఆచూపులు విస్తేజంగా ఉన్నాయి. ఏమిటి తన జీవితం ఇలాగవుతున్నది అనేదే వినీ్న ఆలోచన.**

మనసంతా వెలితిగా ఉంది. బ్రతుకు మీద విరక్తి. తను కోరుకున్న జీవితానికి ఎంత అల్పాయుష్షు! టేబిల్ మీదున్న శ్రీహరి ఫొటోను తదేకంగా చూస్తుంది. నవ్వుతూన్న శ్రీహరిని చూడగానే ఏడ్పు పొంగింది.

ఉగా మళ్ళీ చదవడం మొదలుపెట్టింది.
"....నిజం వినీ్న. నీకు తెలియకుండా నన్ను నీవు దూరం చేసుకుంటున్నావు.

# మనసు మాటున

## బి. హేమమాలిని

'ఏమిటి శ్రీ నా జీవితం ఇలాగుంది! మన పెళ్ళికి ముందు నాలో ఎంత మధురమైన ఊహలు రూపొందించావు. అప్పుడు భావి జీవితం మీద ఎన్ని ఆశలు! మరి ప్పుడు నాకు క్షణక్షణం చచ్చిపోవాలని పిస్తుందేం.' వినీల మనసు మూగగా రోదిస్తుంది.

టింగ్.... టింగ్.... కాలింగ్ బెల్ మ్రోత ఆమెనీ లోకంలో పడేసింది. ప్యూన్ తెచ్చిన కవరు తీసుకుని శ్రీహరి అర్జంట్‌గా ఊరెళ్ళారేమో ననుకుంటూ కవరు విప్పింది. అందులో పెద్ద ఉత్తరం చూసి ఆశ్చర్యపోతూ చదవడం మొదలుపెట్టింది.

నా వినీ్న.

ఈ ఉత్తరం జాగ్రత్తగా చదువు. (కంగారుపడకు). ముందుగా నన్ను ఒక ప్రశ్న వేసుకో. నువ్వు నాతో మునుపటి లాగ వుంటున్నావా? ఆగు.... మిగతా విషయం చదవబోయే ముందు ఈ ప్రశ్న గురించి ఆలోచించు. బాగా ఆలోచించు.


బహుశా నీ ఎదురు ప్రశ్న ఏమిటంటే. 'మీకెలా కన్పిస్తున్నాను? ఏమి మార్పు వచ్చింది. నాలో?' అని కదూ.

అయితే విను.

నీవు మన పెళ్ళికి ముందు ఎలా వుండే దానివో. ఇప్పుడెలా వుంటున్నావో బాగా ఆలోచించు. అప్పుడు ఎంతో హుషారుగా. తీయగా. మధురంగా. అల్లరిగా ఇంకా ఎంతో గొప్పగా ఉండేదానివి. మరి ఇప్పుడు డల్‌గా. విరాశగా. నిస్పృహగా. దాదాపు అచేతనంగా. అన్నిటికంటే భయపడుతున్నట్టుగా ఉంటున్నావు. నేను అప్పటి ఆ వినీ్నని ఆరాధిస్తే. ప్రేమిస్తే. పూజిస్తే... ఇప్పటి ఈ వినీ్నని అసహ్యించుకోవాల్సి వస్తుంది...."

ఈ వాక్యం చదివిన వినీ్న ఆ వాక్యం మళ్ళీ రెండు మూడు సార్లు చదివింది. తన ప్రాణంలో ప్రాణమైన శ్రీహరి తనని అసహ్యించుకుంటున్నాడు-అన్న నిజాన్ని నమ్మలేక వెర్రిగా చూసింది. గుండెలో ఎక్కడో సున్నితమైన పొర ముడుచుకుపోతుంది. తనని ప్రాణంగా ప్రేమించి.

ఆరాధించి పెళ్ళి చేసుకున్న వ్యక్తి అసహ్యించుకుంటున్నాడంటే అంతకంటె నరకం ఉందా? మనస్సు కృంగిపోతుం




ఎందుకసలు ఏమి చేతకాని దానిలాగ. మాటలు రానట్లు మూగగా తయారయ్యావు? మన పెళ్ళికి ముందు నువ్వు తల కదిలిస్తూ ఆరిందలా కబుర్లు చెబుతుంటే కదలాడే రింగులు చూస్తూ మురిసిపోయేవాడిని. నీవు స్నేహితురాలిగాకంటె పూర్తిగా భార్యగా మారిపోయావు. ఈ మార్పును నేనసలు భరించలేను. నీవు ఇలాగే ఉంటే నన్ను పూర్తిగా పోగొట్టుకుంటావు. అందులో అనుమానమేమీ లేదు. నీలో ప్రేమించాల్సిన అంశమొక్కటి కన్పించడం లేదు. నేనిలా వ్రాస్తుంటే నీకు బాధగా ఉంది కదూ. నా గుండె చెరుపవుతుంది వినీ్న. నీకు ఇలా వ్రాయాల్సి వస్తున్నందుకు. ఏమయింది నా వినీ్నకి? అర్థం కావడం లేదు నాకు. నేను విన్న మునపటి నా వినీ్నగా ఎలా మార్చగలగాలి?

నీవు నాతో ఫ్రీగా మాట్లాడటానిక్కూడ భయపడ్తున్నావు కదూ? ఏమి మాట్లాడితే ఏమి పెడార్థం తీస్తానో కదూ నీ భయం. వినీ్న ఒక్కటి చెప్పనా? తన స్వంతమనుకున్న మనిషి మనసు విప్పి మాట్లాడకుండా ముభావంగా ఉంటే, ఆ వ్యక్తి ఎంత రంపపుకోత అనుభవిస్తాడో నీకు తెలుసా? ఆడది ఎప్పుడయితే భార్యలా ప్రవర్తిస్తుందో అప్పుడే మగవాడు ప్రేమించడం మానేస్తాడు. (నా విషయంలో ఇలాగే జరుగుతుంది.) ఒక స్నేహితురాలిగా ఉన్నంత కాలం ఎంతో హాయిగా వుంటుంది. అతనంటే భయపడదు. ఫ్రీగా అన్ని విషయాలు మాట్లాడుతుంది. అవును వినీ్న. కోపం వస్తే తిడుతుంది. కొడుతుంది. ఏదైనా ఇష్టం లేని పనిచేస్తే మందలిస్తుంది. కానీ.... ఒక్కసారి భార్య అయిందా.... అంతే. అతనంటే భయపడుతుంది. అంత

ప్రీగాను వుండలేదు. అంటే అసహజంగా ప్రవర్తిస్తుందనేకదూ? అన్ని విషయాలు భర్తతో చెప్పలేదు. అంటే ఏమిటి? కొన్ని విషయాలు దాస్తుందనేకదూ? అంతే అయిపోయింది. అందులో ప్రేమ లేదు. స్నేహం లేదు.

"నీకు నేనంటే మమతవుంటే వుండొచ్చు కానీ.... ప్రేమ వుండదు. అదెలా విన్నీ? ప్రేమ చచ్చిపోతే ఎలా? నాకు నీలో స్నేహితురాలు కావాలి విన్నీ.... ప్రేమికురాలు కావాలి. భార్య వద్దు. నాకు భార్యంటే అసహ్యం. నువ్వు భార్యగా మారిపోవడం నాకిష్టం లేదు. అంటే నువ్వు తాళి కట్టించుకున్నా. పిల్లల్ని కన్నతరువాత కూడ ప్రేమికురాలిగా,.... స్నేహితురాలిగా మిగలాలి. ప్లీజ్ విన్నీ .... బాగా ఆలోచించు. ఒక్కసారి పాతరోజులు అంటే మనం కాలేజీలో చదివిన రోజులు గుర్తు తెచ్చుకో. అప్పుడు నీవెలా వుండే దానివో మననం చేసుకో. ఇప్పటి నీ పరిస్థితి అంతా మర్చిపో. ఇందుకు కొన్నిరోజులు పట్టొచ్చు. అయినా పర్వాలేదు. మళ్ళీ ఆ విన్నీలగా జన్మించు. నాకు ఈ వరం ప్రసాదించు. విన్నీ.... నువ్వు నాకు అలాగే కావాలి. అంతేకాని ఇప్పుడు నీ వున్నట్లుగా డల్‌గా. నిరాసక్తిగా. అచేతనంగా ఉండకు ఇకముందు. అది నేను భరించలేను. ఎప్పుడైనా నేనేదైనా అనొచ్చు. అలా అన్నా నీవంటే నాకు ఆరాధన ఏమాత్రం తగ్గదు. నీవు ధైర్యంగా నా ముందు ఒక నిండు వ్యక్తిత్వం ఉన్న మనిషిగా ఉండటం నాకు కావల్సింది. ఒక 'పప్పెట్' లా ఉంటే అందులో చైతన్యం ఉండదు. ప్రాణం లేని బొమ్మను నేనేమి చేసుకోను? ఎలా ప్రేమించను?




విన్నీ.... నాకు చిరాకు కలుగుతుందిరా. ఎంత కంట్రోల్ చేసుకుందామన్నా ఎప్పుడో ఒకసారి విసుగు కలుగుతుంది. అందుకు కారణం నువ్వు దక్కకుండా పోతున్నావనే. నీవు దక్కడం లేదు అంటే నీ శరీరం అని కాదు. నీవు: అసలు నీవు. నీ వ్యక్తిత్వం. ఒక మనిషిగా ఒక పరిపూర్ణత్వం. నీ స్వంత అభిప్రాయం. నీ నిండు నవ్వు. అవి కావాలి నాకు.

సహజంగా ఇద్దరు వ్యక్తులు కలిసి బ్రతికేటప్పుడు తేడాలు వస్తాయి. ఎందుకంటే ఇద్దరూ ఇద్దరు వ్యక్తులు కనుక. రెండు వ్యక్తిత్వాలు మారుశాతం కలవవు కనుక. అలా కలవక పోవటంలోనే వుంటుంది థ్రిల్. ఇద్దరిలో ఒకరు ఇంకొకరి నీడలా తయారయితే అందులో ఆనందమేముంది. ఉదాహరణకి నీవు 'నేనే లోకం. నేనే ప్రాణం. నామాటే వేదం. నా ఆలోచనే గొప్పది' .... అని అనుకుంటుంటే నీ వ్యక్తిత్వానికి గుర్తింపేది. నేను నవ్వితే నవ్వి. బాధపడితే పడి....తింటేతిని...ఇదెలా విన్నీ? అప్పుడు నువ్వు ఎక్కడున్నావు? అంటే

# మందార మకరందాలు

## ఉపాయం

పూర్వం శుకుణ్ణి చూచిన ఆడపిల్లలు నిస్సంకోచకంగా స్నానాలు నిర్వహించుకున్నారట. కళ్ళులేనివాడి ముందు కూడా అలాంటి చొరవను ఎవరైనా చూపవచ్చు. ఒకవేళ కళ్ళున్నవాడైతే కూడా కొంచెం ఉపాయం చెయ్యవచ్చు. దీపం కొండెక్కించడం. అయితే ఒకడున్నాడు. అలాటివాడు ఒక కన్ను తెరిస్తే ఒక టార్చి లైటు వెలుగుతుంది. మరో కన్ను తెరిస్తే మరో టార్చి లైటు వెలుగుతుంది. అప్పుడేం చెయ్యాలి? రెండు చేతులతోనూ ఆ రెండు కళ్ళు మూసెయ్యటమే.

ఇంతవరకూ బాగానే వుంచిగాని. ఒకొక్కడెవడైనా మూడు కళ్ళవాడుంటే? మూయడానికి మూడుచేతు లెవరికుంటాయి?

ఇంత చిక్కు పరిస్థితి పార్వతీదేవికి తప్ప మరెవరికీ రాదు. 'ప్రత్యుత్పన్నమతి స్త్రైణం" (ఆడవాళ్ళు మహా తెలివైన వాళ్ళు) కనక ఆవిడ ఈ యుక్తిచేసింది.

రతి కేళీ హృత నివసన కర కిసలయ
రుద్ధ నయన యుగళస్య।
రుద్రస్య తృతీయ నయనం పార్వతీ
పరిచుంబితం జయతి॥

శంకరులవారు పార్వతీదేవి దగ్గర ఆ కబురూ. ఈ కబురూ చెబుతూ—కాస్త పరాకుగా ఉన్న వేళ నివసనం తీసేసి అందకుండా ఎక్కడో విసిరేశాడు. ఆ క్షణంలో పార్వతి తన చిగురాకుల వంటి చేతులతో ఆయన రెండు కళ్ళనూ మూసేసింది. మరి మూడోకన్ను మాట? ఆలోచించడానికి వ్యవధిలేదు కనుక ఆవిడ వెంటనే ఆ కంటిమీద ముద్దుపెట్టేసింది. ఇంక మూడోకన్ను మాత్రం ఏం పనిచేస్తుంది? అప్పుడు పార్వతి నిర్భయంగా ఉండగలిగింది.

అలా పరిచుంబితమైన ఆ కన్ను జయిస్తుంది (కీర్తనీయమై శోభిస్తుంది) అంటే ఎందుకు జయించదూ?

—సౌభరి

నా ప్రతిబింబంగా మారిన నిన్ను ఎలా ప్రేమించను? అంటే నా నీడను నేను ప్రేమిస్తున్నట్లేగా. అది సాధ్యమా? అదే సాధ్యమయితే ఒక అర్థం చాలదు ప్రేమించుకోవడానికి.

నో.... విన్నీ.... నీవు నాకు కోపం తెప్పించకూడదనుకొని, బాధ కలిగించకూడదనుకొని అలా మైనం ముద్దలాగా తయారవటం నా హృదయాన్ని ముక్కలు చేస్తుందిరా. నీ వ్యక్తిత్వాన్ని నీవు నిలుపుకో అలా వుండి నా ప్రేమను నిలుపు. కాదు... మన ప్రేమను నిలుపు. ఈ ప్రపంచంలో నీవు భయపడకూడనిది.... భయపడాల్సిన అవసరంలేనిది నా సమక్షములోనే. ఇదే ఇన్‌స్పిరేషన్‌గా తీసుకో. ఈ కంఠశోషను అర్థం చేసుకో. నీవు పూర్తిగా వికసించిన ఆడదానివి. నీకు స్వతంత్రంగా ఆలోచించే మనసుంది. దానికి పదును పెట్టు. నీ ఐందు వ్యక్తిత్వాన్ని ఇకనుంచి నా జీవితాంతం ప్రేమిస్తానని. నీదైన ఒడిలో హాయిగా నిదురిస్తానని ఆశతో.

నీ
శ్రీహరి

ఉత్తరం పూర్తిచేసేసరికి విన్ని జీవంలేని బొమ్మే అయింది. వస్తున్న ఏడ్పును అదిమిపెడ్తూ పెన్ను. కాగితం తీసుకుంది.

"ప్రియమైన శ్రీ.

మీరు వ్రాసిన ఉత్తరం చదివాను. మీలోని భావాలు ఎంతో చక్కగా నా కర్థమయ్యేలా వ్రాశారు. కానీ మీరు నన్నెప్పుడైనా అర్థం చేసుకునేటందుకు ప్రయత్నించారా? మీరు అలా చేసుంటే మన కాపురం ఇంతఅస్తవ్యస్తంగాతయారవ్వకనేపోయేది. దీనికంతటికీ కారణం నేనే అంటారా? ఒక్కసారి ఆలోచించండి.


నిజమే.... మన పెళ్ళికి ముందు.... ఆ తర్వాత మీ స్నేహితురాలిగా.. భార్యగా.. ఎన్నో కబుర్లు చెప్పేదాన్ని. అప్పుడు ఎవరిగురించి చెప్పినా.... ఏమి చెప్పినా.. వాటి వెనుక నా నిష్కల్మషమైన మనసుందేతప్ప.

వేరొక ఆలోచన్లు లేనే లేవు. కాని.. మీ మనసులో నేను మీకు తెలియకముందు ఎవరితోనైనా స్నేహంగా ఉన్నానేమో నన్న అనుమానం విషప్పురుగులా ప్రవేశించింది. మీరు పొరబడ్తున్నారు. చెప్పేకొద్దీ మీరు మొండిగా ప్రవర్తించటం మొదలుపెట్టారు. నేను ఊహించని విధంగా ఏమాత్రం ప్రాముఖ్యతలేని విషయాలు మీలో అనుమానపు ప్రమానులై ఏ పాపం ఎరుగని నా మనస్సుని ప్రద్దలు చేశాయి. ఏమీ లేని విషయానికి కూడా ఏదో ఉంది అనుకుంటున్న మీకు ఏమీ లేదని ఎలా నిరూపించటం?

మీరు కొన్నిసార్లు కఠినంగా మాట్లాడే తీరు. ఆడదంటే ఉన్న చులకన భావం నాకు మీలో క్రొత్త మనిషిని చూపించి మాటలు రాని మూగదాన్ని చేశాయి.

పెళ్ళి ముందు ఎప్పుడూ అంటుండేవారు. "నవ్వు.... నవ్వించు...." అన్నది మీ పాలసీ అని. కాని ఇప్పుడు మీరు నవ్వుతూ....నన్ను ఏడిపిస్తున్నారు కదూ శ్రీ. ఎప్పుడో మీకు మూడ్ బాగున్నప్పుడు మీరు నన్నెంత నవ్వించినా అంతకుముందు జరిగిన విషయాలు. మీరు ప్రవర్తించినతీరు గుర్తుకొచ్చి. నాకు మనస్పూర్తిగా నవ్వడానికి కూడ ఏదోలా అన్పిస్తుంది. నా జీవితంలో ఎంత విషాదం పేరుకుంటుందో చూశావా శ్రీ. నా మనస్సు విప్పి చెప్దామన్నా నువ్వు వినిపించుకునే స్థితిలో లేనే లేవు.


నేను ఏమీ చేతకానిదానిలా ఉంటున్నానని కదూ అంటున్నారు. ఇంతకుముందు నా సలహాలకి ఎంతో ప్రాముఖ్యత నిచ్చేవారు. కాని ఇప్పుడో? నేనేమి చెప్పినా.... దానికి మీరు చేసే కామెంట్ "నీకేమీ తెలియదు మొద్దూ" అని కదూ? ఒక రకంగా




నాలో 'ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు' ను మీరే కదూ పెంచింది?

అవును.... మీరంటే నాకొక విధమైన జంకు ఏర్పడిన మాట నిజమే. ఒకొక్కసారి మీ మాటలద్వారా నేను హిప్నటైజు అవుతున్నానేమో ననిపిస్తుంటుంది. నేనేమీ తప్పు చేయకపోయినా.... చేశావు.... చేశావు అని మీరు పదిసార్లు అంటుంటే చేశానేమో నన్న కాంప్లెక్సు బాగా పెరిగిపోతుంది నాలో. నిజం శ్రీ. నా నీడను చూసి నేనే దడుచుకుంటున్నాను.

నా విషయంలో మీరు పూర్తిగా పొరబడుతున్నారని చెప్పినా.... మీ మనస్సుకు తోచిందే నిజమని నమ్మే మీ మొండి వైఖరిని మార్చలేని నిస్సహాయత. మీ మాటల చాతుర్యాన్ని ఎదుర్కోలేని అసమర్థత. నిప్పులు చెరుగుతున్నట్లుండే మీ కోపం ముందు మన జీవితాలు మాడి మసయి పోతాయేమోనన్న దిగులు నన్ను మరింత మూగగా, అచేతనంగా తయారు చేశాయి. మనిద్దరి మధ్య కలతలకు తావివ్వకూడదనుకొని ఏ పని చేసినా మీ ఇష్ట ప్రకారమే చేస్తున్నాను. మీకు నచ్చని అన్ని విషయాన్ని పూర్తిగా వట్టించుకోవటం మానేశాను. నేను ఇలా మారటం మీకు సంతోషం కలిగిస్తుందనే అనుకున్నాను. మరి....?!



కాని.... నాకు ఇప్పుడు అర్థమయిందేమిటంటే ఏ మగవాడైనా భార్యలో స్నేహితురాలిని భరించలేడు. అలా అని భార్యను భార్యగా కూడా భరించలేడు అని. అందుకు నిదర్శనం మనమే. నేను మీ స్నేహితురాలిగా ఉన్నంత కాలం నాలోని స్వతంత్ర భావాలు, మాటలు మీకెంతో మధురంగా అనిపించాయి. కాని భార్య అయిన మరుక్షణం మీకు తెలియకుండానే నా స్వతంత్రపు టాలోచనల్ని, మాటల్ని భరించలేక ఏదోరకంగా అయిష్టతను ప్రదర్శించేవారు. మీ మనస్సు గ్రహించి, ఇష్టపూర్వకం




SOLE DISTRIBUTORS FOR A.P
RAO AUTO SPARES
GOVERNORPET VIJAYAWADA-520 002
PHONES: 72287 & 62286

మున్నెన్నడూ యిటువంటి స్వర్ణావకాశం రాలేదు.
84 మోడల్ 2 బ్యాండ్ల ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ "టు-ఇన్-వన్ టైప్" తో మా సరికొత్త మోడల్ నేషనల్

"ఫ్లెక్సీ"ను అతి తక్కువ ధర రూ. 180/—లకే అన్ని ఖర్చులతో కలిపి పొందండి. అందమైన మనీ పర్సును కూడా ఉచితంగా పొందండి. వి.పి.పి. ద్వారా భారతదేశంలోని ఏ గ్రామానికైనా, పట్టణానికైనా పంపగలము. ఒక సంవత్సరం గ్యారంటీ. విలువకు తగిన మంచి సెట్టు కాదని ఎవరయినా రుజువు చేసిన పక్షంలో నగదు బహుమతిగా 1,000/-లు యివ్వబడును.
నేడే మీ ఆర్డరును పంపండి!
FLEXY TRADERS (WAJ)
Main Road • Shivpuri Extn • DELHI-51

## ఉషస్సు



ఏ వెన్నెల చిగురు తుంచి
ఏ తపస్సు చిట్లిందో!
ఏ విశీధి కొసలు తాకి
ఏ ఉషస్సు వెలిగిందో!
ఏ చీకటి తెరల్లోంచి
ఏ నాదం ముసిరిందో!
ఏ శ్లేషలో గాలి చిరిగి
ఏ శీకరమవుతుందో!
ఎక్కడివీ చిరుదివ్వెలు, ఎక్కడివీ చిరుగంటలు
ఎక్కడివీ చిరుమువ్వలు, ఎక్కడివీ శితి రవ్వలు.
మనసు గతుల్లోంచి అదే శిలాజనితమవ్వనీ!
లేచే తొలిపొద్దు క్రింద విశాకాంత నలగనీ!
విశంకితం విశంకితం పగిలిన చిరు చీకట్లు
పరిప్లవం పరిప్లవం ఈ చీకటి చెమట్లు
రాగి చివురు కొసల్లోంచి పుష్యరాగ సందోహం.
ఏటి పాయ కోనలోంచి ఉషఃకాంతి సంజనితం.

—రమేష్ చంద్ర చటర్జీ

గానే, మీరు కోరుకున్న లక్షణాలతో పక్కా భార్యగా మారిపోయిన నాకు మైనపుముద్ర స్టాంపు వేసి భరించలేక పోతున్నానంటున్నారు కదూ?

శ్రీ. మీరు ఒక వాక్యంలో "నువ్వంటే నా కసహ్యం" అని వ్రాయగలిగారు. అది నేను భరించగలననే అనుకొని వ్రాశారా? నేను మిమ్మల్ని ఏ క్షణం నుంచి ప్రేమిస్తూ, ఆరాధిస్తూ, పూజిస్తూ వచ్చానో ఆ క్షణం నుంచి మీరే సర్వస్వంగా అనుకుంటున్నాను. త్రికరణ శుద్ధిగా నా జీవితాన్ని మీకు అంకితం చేశాను. నేను మిమ్మల్ని ఎలా ప్రేమిస్తున్నానో, అలాగే నన్ను మీరు ప్రేమించాలనుకోవడం నా తప్పా? మీ భార్యగా కలకాలం గడపాలన్న కోరిక ఉండడం వల్లనే భర్తగా మీరు నన్నర్థం చేసుకోలేకపోయినా, భార్యగా మిమ్మల్ని అర్థం చేసుకొని మీరెన్ని విపరీతార్థాలు తీసినా, ఎప్పటికైనా నన్ను అర్థం చేసుకుంటారన్న ఆశతో, నిస్సహాయంగా భరిస్తున్నాను.

శ్రీ. నేను ఎంతో అపురూపంగా పెంచుకున్న నా ప్రేమ ఇలా మోసం చేస్తుందని, మీ మీదున్న నా పిచ్చిప్రేమే నా జీవితాన్ని ఇలా అంతం చేస్తుందని నేను అనుకోలేదు...."

అంతవరకు వ్రాసిన వినీల చేతిలో పెన్ను అసహనంగా కదుల్తోంది. ముగింపుగా వ్రాద్దామనుకుంటున్న మాటలు వ్రాయకముందే ఉప్పెనగా వస్తున్న ఏడుపును అదుపులో పెట్టుకోలేక టేబిల్ మీద వాలిపోయింది. అంతవరకు ఆమె వెనకనే నుంచుని ఉత్తరాన్ని చదివిన శ్రీహరి "వినీ" అంటూ ఆర్తిగా పిలవగానే ఉలికిపాటుతో వెనుదిరిగిన వినీలకు నవ్వుతూ చేతులు చాపిన శ్రీహరి కనిపించాడు.

